జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
శుక్రవారం 31-07-2026
సంపుటి 1 సంచిక 248
పేజీలు : 04
వెల : 1/-
PRGI No : TGTEL/25/A4195




## పెద్ది సుదర్శన్‌రెడ్డి కన్నుమూత

**5 రోజులుగా చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి 12.50 కు తుది శ్వాస**

**హైదరాబాద్, దశ:** బీఆర్ఎస్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం అర్ధరాత్రి 12.50 గంటలకు కన్నుమూశారు. ఈ మేరకు సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. ఈ నెల 26న ఉదయం హనుమకొండలో ఆయనకు ఛాతీలో నొప్పి రావటంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు కార్డియాక్ అరెస్ట్‌గా గుర్తించారు. గంట సేపు

..మిగతా 4వ పేజీలో →



**ల్యాండింగ్ ఆలస్యం**
గాల్లోనే 20 నిమిషాలు చక్కర్లు కొట్టిన సీఎం విమానం 4లో

### విద్యతోపాటు క్రమశిక్షణ ఉంటేనే
## జీవితంలో రాణిస్తారు

**ఒక్కో విద్యార్థిపై రూ. 1.08 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది**

**ఎంత నాణ్యమైన విద్య అందించాలన్నది ఉపాధ్యాయులు ఆలోచించాలి**

**సీఎం రేవంత్ రెడ్డి**

**దశ, హైదరాబాద్:** నర్సరీ నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య అందించి, అనంతరం విద్యార్థులను నైపుణ్యాల (స్కిల్స్) వైపు మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. ఫిన్లాండ్, జర్మనీ విద్యా అధ్యయన పర్యటన ముగించుకుని వచ్చిన ఉపాధ్యాయ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రపంచ స్థాయి పోటీకి సిద్ధమయ్యేలా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్న సీఎం, విద్యతో పాటు క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో రాణించగలరని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యా రంగంలో చేపట్టాల్సిన సంస్కరణలపై డిసెంబరు నాటికి కార్యాచరణ నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల వంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, వారు నాణ్యమైన విద్యపై దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్‌లో దాదాపు 9 శాతం కేటాయించామని, 27.5 లక్షల మంది విద్యార్థులపై ఒక్కొక్కరికి సగటున రూ.1.08 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని సీఎం వెల్లడించారు. ఈ స్థాయిలో పెట్టుబడి పెడుతున్నప్పుడు విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ అమలు, 23 వేల మంది ఉపాధ్యాయులకు

..మిగతా 4వ పేజీలో →

### భారీ వర్షాలతో జలాశయాలకు
## పోటెత్తిన వరద





**ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి..**

**జూరాల గేట్ల ఎత్తివేత**

**ప్రాజెక్టుల్లో పెరుగుతున్న నీటిమట్టాలు..**

**తీరప్రాంత ప్రజలకు అప్రమత్త హెచ్చరికలు**

**భారీ వర్షాలు**

**రంగారెడ్డి కలెక్టరేట్‌లో 24/7 కంట్రోల్ రూమ్**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

**అత్యవసరమైతే వెంటనే సమాచారం ఇవ్వాలి: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**దశ, హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణలోని ప్రధాన నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో జూరాల, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు సహా ప్రధాన జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం వేగంగా పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు 91 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా, 10 గేట్ల ద్వారా 81,695 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరువ కావడంతో విద్యుత్ ఉత్పత్తి కూడా కొనసాగుతోంది. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులకు కూడా ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతుండటంతో నీటిమట్టాలు క్రమంగా పెరుగుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద ప్రవాహం కొనసాగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 27.4 అడుగులకు చేరడంతో నదీ తీర ప్రాంతాల ప్రజలను

..మిగతా 4వ పేజీలో →

**భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు, పోలీస్ అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు**



### పేపర్ లీకేజీలపై
## కేంద్రం ఉక్కుపాదం

**రాజ్యసభ ఆమోదించిన పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు**

**అక్రమాలకు పాల్పడితే 10 ఏళ్ల జైలు.. రూ.10 కోట్ల వరకు జరిమానా**

**దశ, న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు-2026కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. బిల్లును కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టగా, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే వారిపై ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' విధానంతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన వారికి కనీసం ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత పేపర్ లీక్ ముఠాలపై ఏడేళ్ల నుంచి పదేళ్ల వరకు

..మిగతా 4వ పేజీలో →

## బియ్యం ధరలకు రెక్కలు

**దేశ సగటును మించి పెరుగుదల..**

**ఎల్‌నినో, నిల్వల ప్రభావమే కారణమంటున్న నిపుణులు**





**దశ, హైదరాబాద్:** తెలంగాణలో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతూ సామాన్యులపై అదనపు భారం మోపుతున్నాయి. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో ధరల పెరుగుదల మరింత ఎక్కువగా నమోదవుతోంది. ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులపై నెలకొన్న ఆందోళనలు, ప్రైవేటు వ్యాపారులు భారీగా బియ్యాన్ని నిల్వ చేయడం వంటి కారణాలతో మార్కెట్‌లో ధరలు ఎగబాకుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం మే నుంచి జులై మధ్య దేశవ్యాప్తంగా బియ్యం రిటైల్ ధరలు సగటున 3.33 శాతం పెరిగితే, తెలంగాణలో మాత్రం 4.65 శాతం పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో బియ్యం సగటు రిటైల్ ధర కిలోకు రూ.52.67గా ఉండగా, ఇది దేశ సగటు కంటే దాదాపు రూ.10 ఎక్కువ. మార్కెట్‌లో సన్నబియ్యం రకాలు కిలోకు రూ.54 నుంచి రూ.70 వరకు విక్రయమవుతున్నాయి. రైస్ మిల్లర్ల అభిప్రాయం ప్రకారం ఎల్‌నినో ప్రభావంతో పంటపై అనిశ్చితి నెలకొనడం వల్లే ధరలు పెరిగాయి. అయితే వ్యవసాయ నిపుణులు మాత్రం వరి సాగు విస్తీర్ణం తగ్గకపోయినా ధరలు పెరగడానికి ప్రైవేటు వ్యాపారుల నిల్వలు కూడా ప్రధాన కారణమని చెబుతున్నారు. కృత్రిమ కొరత సృష్టించే పరిస్థితులు కూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన పాలసీ అధ్యయనం భవిష్యత్తుపై మరింత ఆందోళన వ్యక్తం చేసింది. ఎల్‌నినో ప్రభావం, భౌగోళికరాజకీయ ఉద్రిక్తతలు, ఎరువులు, ఇంధన ధరల పెరుగుదల కారణంగా ప్రపంచ మార్కెట్‌లో బియ్యం ధరలు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అధ్యయనం

..మిగతా 4వ పేజీలో →



### క్రీడలు ఆరోగ్యానికి
## పునాది

**డీజీపీ సి.వి. ఆనంద్**

**హైదరాబాద్, దశ:** గచ్చిబౌలిలో జరిగిన 11వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ ఛాంపియన్‌షిప్ ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి హాజరైన డీజీపీ సి.వి. ఆనంద్ విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు

..మిగతా 4వ పేజీలో →

## మొదలైన బోనాల సందడి

**తొట్టెల బుట్టలకు ఫుల్ డిమాండ్**

**రూ.500 నుంచి రూ.2 లక్షల వరకు ధరలు..**

**కార్వాన్, పురానాపూల్ కళాకారులకు ఉపాధి**

**దశ, హైదరాబాద్:** తెలంగాణ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వేళ హైదరాబాద్‌లో తొట్టెల బుట్టలకు భారీ డిమాండ్ నెలకొంది. అమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు చిన్నవి నుంచి భారీ అలంకార తొట్టెల వరకు కొనుగోలు చేస్తుండటంతో కార్వాన్, పురానాపూల్ ప్రాంతాల్లోని కళాకారుల కుటుంబాలు పనుల్లో నిమగ్నమయ్యాయి. తరతరాలుగా ఈ సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తున్న కుటుంబాలకు బోనాల సీజన్ ప్రధాన ఆదాయ వనరుగా మారింది. వెదురు, రంగురంగుల కాగితాలు, అలంకరణ సామగ్రితో పూర్తిగా




చేతిపనిగా రూపొందించే ఈ తొట్టెలు భక్తుల అభిరుచికి అనుగుణంగా వివిధ ఆకారాలు, పరిమాణాల్లో తయారవుతున్నాయి. కుటుంబ సుఖశాంతి,

..మిగతా 4వ పేజీలో →

### ఇన్‌స్టాలో పరిచయం.. ప్రేమ.. వేధింపుల కేసులో
## ట్రైనీ ఐపీఎస్ అరెస్ట్

**దశ, హైదరాబాద్:** ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన సహచర ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపులు, బెదిరింపులు, హత్యాయత్నం ఆరోపణల కేసులో ట్రైనీ ఐపీఎస్ అధికారి ఎం. ఉదయ్ కృష్ణారెడ్డిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉప్పరపల్లి కోర్టులో



..మిగతా 4వ పేజీలో →




## బస్ టికెట్‌తోనే ఆటో బుకింగ్..

**టీజీఎస్ఆర్టీసీ కొత్త సేవలు**

**దశ, హైదరాబాద్:** ప్రయాణికులకు 'ఫస్ట్ మైల్ టు లాస్ట్ మైల్' కనెక్టివిటీ కల్పించేందుకు టీజీఎస్ఆర్టీసీ సరికొత్త సేవలను తీసుకురానుంది. బస్ టికెట్ బుక్ చేసే సమయంలోనే ఎలక్ట్రిక్ ఆటోను కూడా ఒకేసారి బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. దీంతో ఇంటి నుంచి

..మిగతా 4వ పేజీలో →